## ఎన్డీఏ కూటమిని ఓడించండి



కర్నూల్. మే 9.. విభారే న్యూస్ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఓడించాలనిపి వి రావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అన్నారు. గురువారం కర్నూల్ నగరంలోని వైసీపీ,పార్టీ ఎన్నికల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలోమాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే హక్కు వారికి లేదని అన్నారు రాజ్యాంగాన్ని రద్దు చేసినప్పుడు ఎస్సీ వర్గీకరణ ఎలా చేపడతారని ప్రశ్నించారు. దేశంలో ఐక్య రిజర్వేషన్ కావాలని వర్గీకరణ చేయకూడదని అన్నారు. మందకృష్ణ మాటలు విని వర్గీ కరణ చేపడతామని అంటున్నారని అన్నారు. ప్రభుత్వం, దేశంలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వక కార్పొరేటర్లకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ దోచిపెడుతున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని లాభాల్లో ఉన్న విశాఖలో ప్రైవేటీకరణ చేసి అమ్మి కార్మికులను రోడ్డున పడేయాలని చూస్తున్నారని విమర్శించారు. టిడిపి జనసేన పార్టీలో బిజెపితో గుమ్మక్కై రాజ్యాంగ హక్కులను కాలు రాస్తున్నారని అన్నారు. మాల మహానాడు వైసీపీ పార్టీకి మద్దతునిస్తుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏఎండి ఇంతియాజ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో అంబేద్కర్ రాసినరాజ్యాంగాన్ని నిజంగానే మార్చాలని చూస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని అన్నారు రాష్ట్ర, అధ్యక్షులు గుమ్మపు సూర్య వరప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం చదువులపైబీజేపీ మాట్లాడడం తగదని ఇంగ్లీషు ఒక యూనివర్సల్ భాష అని కచ్చితంగా దానిలో ప్రావీణ్యం సాధిస్తే విజయ అవకాశాలు మెరుగుతాయని అన్నారు. బిజెపి టీడీపీ,జనసేన తో కలిసి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని రాష్ట్రంలో యన్ డి ఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని కోరారు.పాత్రికేయుల సమావేశంలోకర్నూలు జిల్లా అధ్యక్షులు, కే మాధవరావు కోనసీమ జిల్లా అధ్యక్షులుజల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

## బెదిరింపులకు భయపడొద్దు ..కోట్ల సుజాతమ్మ



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 9 వైసీపీ బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని,అధికారం వచ్చిన తర్వాత వారి భరతం పడతానని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. టీడీపీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం డోన్ మండలం పరిధిలోని నక్కల వాగుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలు అధికమాయ్యాయని, అరాచకాలకు సమయం ముగిసిందన్నారు.రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రానుందని, డోన్ లో కోట్ల గెలవ బోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ లో అందరికి న్యాయం జరుగుతుందన్నారు. అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం తాడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తిన రామలింగన్న, రామన్న, ఆంజినయ్య, నాగేంద్ర, సోమశేఖర్, చంద్ర శేఖర్, జగన్నాథనీ, మల్లికార్జున, జనార్దన్, అశోక్, మహేష్, శివ రామకృష్ణలు మాజీ జడ్పీటీసీ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నేత చనుగొండ్ల వెంకొబరావు, వలసల రామకృష్ణ ఆధ్వర్యంలో సుజాతమ్మ సమక్షంలో టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా బత్తిన రామలింగన్న మాట్లాడుతూ వైసీపీ లో కష్ట పడి 11సంవత్సరాలు పనిచేస్తే గుర్తింపు లేదన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ తరపున నా కుమారుడికి టికెట్ ఇచ్చి మా గ్రామానికి చెందిన మరో వ్యక్తిని రెబల్ గా దింపి ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురించేశారని వాపోయారు.టీడీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి మల్లేశ్వరయ్య, జయరాముడు, వెంకట రమణయ్య, ఆంజనయ్య, గోవిందు, రంగనాయకులు, పెద్ద పక్కిరప్ప, శీను, రంగన్న, డీలర్ పెద్దన్న, నారాయణ స్వామి, గిడ్డారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 9 ఎన్ డి ఏ కూటమి, తెలుగు దేశం పార్టీ డోన్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి మద్దతుగా యమ్మార్పీయస్ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి కేశవయ్య మాదిగ ఆధ్వర్యంలో డోన్ పట్టణం లో బైక్ ర్యాలీ తో చిగురు మాని పేట నుండి పాత బస్టాండ్,, గాంధీ సర్కిల్,యమ్మార్వో ఆఫీస్ మీదుగా టి డి పి కార్యాలయం వరకు జరిగినది. యస్సీ వర్గీకరణ జరగాలంటే కేవలం ఎన్ డి ఏ కూటమి తెలుగు దేశం పార్టీ కే మన ఓటును వెద్దాం వర్గీకరణ సాధించుకుందాం మన జాతి భవిష్యత్ ను కాపాడుకుందాం,, జాతి ప్రయోజనాలే ముఖ్యం ఈ విధంగా ప్రతి మాదిగ బిడ్డ ఆలోచించండి ఇందులో ఎవరి స్వార్థం లేదు మందకృష్ణ మాదిగ ఆదేశాల మాత్రమే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జాతిని గెలుపించుకోడానికి 30 సం,,లుగా యస్సీ వర్గీకరణను సాధించుకోవడానికి అలుపెరుగని పోరాటం





కొనసాగుతోంది.యస్సీ వర్గీకరణను చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో టి డి పి అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తానని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.. యస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యస్సీ వర్గీకరణ చేయనని, చెబుతున్నారు .... యస్సీ వర్గీకరణ చేస్తానని తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.వర్గీకరణ చేసే తెలుగు దేశం పార్టీకే మన ఓటును వేసి గెలిపించుకుందాం జిల్లా ఉపాధ్యక్షులు చినరాయుడు, మండల అధ్యక్షులు,సంజీవ,మండల ఉపాధ్యక్షులు పి పెద్దయ్య,, నాగేంద్ర,, దేవదాసు,మాధవ స్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లను ప్రలోభపరిచే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలి

### స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలి...
### ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్





కర్నూలు,మే, 09, విభారే న్యూస్ ఎన్నికల్లో నగదు, మద్యంతో పాటు ఓటర్లను ప్రలోభపరిచే వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ అంశంలో స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ జాగ్రతగా, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్, ఐఆర్ఎస్(రిటైర్డ్) ఎక్స్పెండిచర్ టీమ్స్ ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై జనరల్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలిసి ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటోందని చట్టవిరుద్ధమైన నగదు, మద్యం తదితరాల పంపిణీ లను అసలు సహించకూడదని ఆమె ఆదేశించారు. ఎంసిసి టీమ్స్ ఎన్నికల కమిషన్ కళ్లు, చెవులు, చేతులుగా ఉంటూ విధులు నిర్వహించాల్సి ఉంటుందని, మద్యం దుకాణాలు, బార్లను చెకింగ్ చేసే సమయంలో సీటింగ్ సామర్థ్యాన్ని బట్టి మద్యం అమ్మకాలు ఉన్నాయా లేదా అని కూడా చెక్ చేయాలన్నారు. అదే విధంగా అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకులు సదరు ప్రాంతంలో జరగనున్న నగదు లావాదేవీలను అరికట్టేలా ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల స్లిప్స్ వెనుక హోలోగ్రాం, పిఓఎస్ ఓటర్ స్లిప్స్ ద్వారా యుపిఐ లావాదేవీలు జరిగే అవకాశం ఉందని అభ్యర్థులు ఓటర్ స్లిప్స్ పంపిణీ చెయ్యకూడదని, జిల్లా యంత్రాంగం ద్వారా మాత్రమే ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా జరుగుతున్న కొత్తగా అనూహ్య యుపిఐ లావాదేవీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సదరు సమాచారాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులకు తెలియజేయాలన్నారు. పోస్ట్ ఆఫీస్ లకు చెందిన పోస్టల్ ఆర్డర్స్ ద్వారా కూడా నగదు ఏ పోస్ట్ ఆఫీస్ లోనైనా విత్ డ్రా చేసుకునే అవకాశం ఉందని వాటి ద్వారా నగదు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున వాటిపై కూడా ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. అంతేకాకుండా చెక్ పోస్టుల వద్ద జిల్లా లోపలికి వచ్చే వాహనాలతో పాటు జిల్లా బయటికి వెళ్లే వాహనాలను కూడా తనిఖీ చేయాలన్నారు. అక్రమ మద్యం, అక్రమ నగదుకు సంబంధించి ప్రతి సమాచారాన్ని అన్ని టీమ్స్ షేర్ చేసుకుంటూ ఉండాలన్నారు. అక్రమ రవాణాకు సంబంధించి నిర్దిష్టమైన సమాచారం ఉంటే అంబులెన్స్, కార్గో బస్సులను పోలీసుల సహకారంతో తనిఖీ చేయాలన్నారు. జిల్లా బోర్డర్ చెక్ పోస్టు దాటిన తరువాత ఇంకొక జిల్లాలో దొరికే అక్రమ నిల్వలపై ఎన్నికల కమిషన్ సీరియస్ గా పరిగణిస్తుందని, అన్ని ఎంసిసి టీమ్స్ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన జిల్లాలో ఎన్నికల సజావుగా జరిగేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాకు రెండు బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఒకవైపున తెలంగాణ, ఇంకొకవైపున కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయని జిల్లాలో 2204 పోలింగ్ కేంద్రాలను (ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను కలిపి) 1096 ప్రదేశాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో సుమారు 20,54,563 లక్షల మంది ఓటర్లు ఉండడం వల్ల రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. 18సం.లు పైబడిన ఓటర్లు, 85 సం.ల ఓటర్లు రాష్ట్రంలో ఎక్కువగా ఈ జిల్లాలో ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నోడల్ ఆఫీసర్లు నియమించి సంబంధిత అధికారుల ద్వారా ట్రైనింగ్, స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 సిఎపిఎఫ్ కంపెనీలు రిపోర్ట్ చేయడం జరిగిందని, ఇంకా 7 సిఎపిఎఫ్ కంపెనీలు రేపు రిపోర్ట్ చేయడం జరుగుతుందన్నారు. 3 సిఎపిఎఫ్ కంపెనీల ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రకటన వచ్చినప్పటి నుంచి జిల్లా సరిహద్దు ప్రాంతంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. జిల్లాకు కర్ణాటక బార్డర్ ఉండడం వల్ల అక్రమంగా మద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఇప్పటి వరకు సుమారు 16వేల లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జనరల్ ఆబ్జర్వర్ జాఫర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆర్.ఆర్.శుక్లా, రాకేష్ భడాదియ, అరిందం ముఖోపాధ్యాయ, ఎస్.మణికందన్, కిరణ్ తొట్టుపురం అశోకన్, టికారాం మీనా, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారులు, బ్యాంకర్స్ , ఎక్స్పెండిచర్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బెదిరింపులకు భయపడొద్దు ..కోట్ల సుజాతమ్మ



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 9 వైసీపీ బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని,అధికారం వచ్చిన తర్వాత వారి భరతం పడతానని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. టీడీపీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం డోన్ మండలం పరిధిలోని నక్కల వాగుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలు అధికమాయ్యాయని, అరాచకాలకు సమయం ముగిసిందన్నారు.రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రానుందని, డోన్ లో కోట్ల గెలవ బోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ లో అందరికి న్యాయం జరుగుతుందన్నారు. అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం తాడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తిన రామలింగన్న, రామన్న, ఆంజినయ్య, నాగేంద్ర, సోమశేఖర్, చంద్ర శేఖర్, జగన్నాథనీ, మల్లికార్జున, జనార్దన్, అశోక్, మహేష్, శివ రామకృష్ణలు మాజీ జడ్పీటీసీ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నేత చనుగొండ్ల వెంకొబరావు, వలసల రామకృష్ణ ఆధ్వర్యంలో సుజాతమ్మ సమక్షంలో టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా బత్తిన రామలింగన్న మాట్లాడుతూ వైసీపీ లో కష్ట పడి 11సంవత్సరాలు పనిచేస్తే గుర్తింపు లేదన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ తరపున నా కుమారుడికి టికెట్ ఇచ్చి మా గ్రామానికి చెందిన మరో వ్యక్తిని రెబల్ గా దింపి ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురించేశారని వాపోయారు.టీడీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి మల్లేశ్వరయ్య, జయరాముడు, వెంకట రమణయ్య, ఆంజనయ్య, గోవిందు, రంగనాయకులు, పెద్ద పక్కిరప్ప, శీను, రంగన్న, డీలర్ పెద్దన్న, నారాయణ స్వామి, గిడ్డారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## నంద్యాల అభివృద్ధే మా గెలుపు కు పునాది: శిల్పా రవి రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 09 – నంద్యాల అభివృద్ధి పనులే మా గెలుపు కు పునాదులనీ నంద్యాల వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో మవైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేసిన మంచి పనులను, రానున్న రోజుల్లో నంద్యాల నియోజకవర్గానికి చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి,, అశోక్ రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి, దినేష్ రెడ్డి, మాధవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమీర్ ఖాసిం, గంగుల జనార్ధన్రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరి, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## అంతర్ జిల్లా వద్ద వాహనాల తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 09 – మండలంలోని నంద్యాల గిద్దలూరు రహదారిలోని గాజులపల్లె వద్ద ఉన్న అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాలను మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని తమ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఇటీవల గత కొన్ని రోజుల క్రితం ఇదే చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా గోవా నుంచి ఒక వాహనంలో నంద్యాల వైపు నుండి గిద్దలూరు వైపు తరలిస్తుండగా 950 మద్యం కేసులు పట్టుబడ్డాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ప్రతి వాహనానికి క్షుణ్ణంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఏఎస్ఐ ఎల్లా లింగప్రసాద్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిపై ఈసీ కి ఫిర్యాదు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 09 – పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో స్వతంత్ర అభ్యర్థి అయినటువంటి రామాయణం హయాగ్రీవాచారి అనే వ్యక్తి కి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాస్ గుర్తు కేటాయించడం జరిగిందని కానీ వారు ఎన్నికలకు విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోతో ప్రచారం చేసుకోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు మరియు టిడిపి నాయకులు ఎలక్షన్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జనసేన. తెలుగుదేశం. బిజెపి. ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాత్రమే అని వారి గుర్తు సైకిల్ గుర్తు అని టిడిపి జనసేన నాయకులు సందీప్ ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190